## క్లుప్తంగా

### వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి



సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ప్రకాశ్‌నాయక్

మిర్యాలగూడ : పట్టణంలోని సాగర్‌రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షల పేరుతో చిరు వ్యాపారులు, వీధి వ్యాపారుల బతుకులను చిన్నాభిన్నం చేస్తున్నారని ఉపాధి కోల్పోతున్న వీధి వ్యాపారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సేవాలాల్ సేనా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాశ్‌నాయక్ అన్నారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ పోలీసులు వీధి వ్యాపారులపై దౌర్జన్యాలను ఆపాలన్నారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం కింద వీధి వ్యాపారులకు సబ్సిడీ రుణం అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సచిన్‌నాయక్, రాందాస్‌నాయక్, బాబు, సురేష్, గిరి, వెంకటేష్, లింగానాయక్, దినేష్ పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

హాలియా : అనుముల మండలంలోని పేరూర్ గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సినీనటుడు అల్లు అర్జున్ మామ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి రూ.2లక్షల 116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఒక పవిత్రమైన కర్తవ్యాన్ని నెరవేర్చేందుకు తనవంతుగా సహకారం అందించినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి తమవంతుగా సహకారం అందించి, ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాత కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుందర్‌రెడ్డి, అరుణ్, నాగరాజు, రామలింగయ్య, శ్రీనివాస్, శోభన్ బాబు, సైదులు, సీహెచ్ శ్రీను పాల్గొన్నారు.

### అనాథ చిన్నారులకు ఆర్థికసాయం



చిన్నారులకు ఆర్థికసాయం అందిస్తున్న యువకులు

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన బాషిపాక సైదులు–లింగమ్మ దంపతులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అనాథలుగా మారిన వారి సంతానం రాంచరణ్, అఖిలలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అనాథల ఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో తమ స్వగ్రామానికి వచ్చిన అనాథ చిన్నారులకు గ్రామానికి చెందిన అస్కర్ జగదీష్ సాధన యువజన సంఘం ఆధ్వర్యంలో నెల రోజులకు సరిపడా సామగ్రిని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన యువజన సంఘం సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి, కంభంపాటి కృష్ణ, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

### పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నిడమనూరు : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్‌ను నిడమనూరు కాంగ్రెస్ నాయకులు శనివారం కలిశారు. పీసీసీ అధ్యక్షుడి నివాసంలో నిడమనూరు మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, సహకారం సంఘం మాజీ చైర్మన్ పసుపులేటి సైదయ్య నాయుడు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ వ్యవహరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు వెంకటరమణ తెలిపారు.

# సాగని.. 'సడక్' పనులు



అసంపూర్తిగా సోమవారిగూడెం-గుంటిపల్లి రోడ్డు పనులు



ప్రధానమంత్రి సడక్ యోజన పనులు పూర్తి చేయాల్సిన లక్ష్యం వివరాల సైన్‌బోర్డు

- నిలిచిన గుంటిపల్లి – సోమవారి గూడెం రోడ్డు పనులు
- అసంపూర్తిగా కల్వర్టు నిర్మాణాలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

నిడమనూరు : గ్రామీణ రహదారుల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్న బీటీ రోడ్ల నిర్మాణం పూర్తికావడం లేదు. దీంతో గ్రామీణ ప్రజల రాకపోకలకు, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు, అంతర్గత రోడ్డు సౌకర్యం లేకుండా పోతుంది. గుంటిపల్లి–సోమవారి గూడెం ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం కింద రూ.1.96కోట్లతో 3.44కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు డిసెంబర్ 20, 2023 నాటికే పూర్తి కావాల్సి ఉంది. ఇంత వరకు పూర్తికాలేదు. పైగా కాంట్రాక్టర్‌కు నిర్వహణ బాధ్యత కూడా డిసెంబర్ 2028వరకు చేపట్టాల్సి ఉంది. రెండేళ్ల పనులు నిలిపివేసినట్లు ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. కేవలం కంకర పరిచి వదిలేశారు. కల్వర్టు పనులు కూడా పూర్తి చేయలేదు. మరో లేయర్ కంకరపోసి బీటీ వేయాల్సి ఉండగా ఆ పనులు చేపట్టలేదు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే సోమవారి గూడెం వాసులు పొలం పనులకే కాకుండా రెండు గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యం ఏర్పడుతోంది. రోడ్డు నిర్మాణం పూర్తయితే సోమవారి గూడెం వాసులు మిర్యాలగూడ, తిప్పర్తి వైపు వెళ్లే మార్గం సుగమవుతోంది.

**జూన్ నాటికే పనులు..**

బీటీ రోడ్ల నిర్మాణ పనులు సాధారణంగా నవంబరు నుంచి ప్రారంభించి జూన్ వరకు పనులు చేస్తుంటారు. వానాకాలంలో బీటీ రోడ్డు పనులు చేపట్టరు. బీటీ వేస్తే సరిగ్గా బీటీ, కంకర కలవకుండా లేచిపోతుంది. స్వల్పకాలానికే బీటీ పోయి ... రోడున్ గుంతలమయంవుతోంది. రోడ్డు అసంపూర్తి పనులకు రెండు సీజన్లు పూర్తయిన పనులు చేపట్టడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమవారిగూడెం-గుంటిపల్లి రోడ్డు నిర్మాణంతో బత్తాయి, ధాన్యం, కూరగాయ తోటలు అధికంగా ఉన్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, మెరుగైన బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతన్నారు.

**కాంట్రాక్టర్‌కు నోటీసులు పంపాం**

గుంటిపల్లి–సోమవారిగూడె రోడ్డు పనులు గ్రామీణ సడక్ రహదారి పనులు చేపట్టకపోవడంతో కాంట్రాక్టరు కు నోటీసులు పంపాం. రోడ్డు పనులు నిలిపివేయడంపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం. రోడ్డు నిర్మాణానికి ఒత్తిడి కాని రీ టెండర్ అవకాశాలు పరిశీలిస్తాం
– సాయి ప్రసాద్, పీఆర్‌ఏఈ

**రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి**



గ్రామీణ రహదారులు త్వరితగతిన పూర్తిచేయాలి. ఏళ్లు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తి కావడం లేదు. దీంతో రోడ్డు సౌకర్యం లేక ప్రజా రవాణా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రోడ్డు పూర్తయితే రెండు గ్రామాల మధ్య మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పడుతుంది.
– కేశబోయిన జానయ్య గౌడ్, ఊట్కూర్

## 2వ తేదీ నుంచి వంద రోజుల కార్యక్రమం



విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : వచ్చేనెల 2వ తేదీ నుంచి వంద రోజుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాభివృద్ధి, ప్రగతి, పరిశుభ్రతపై వంద రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మొక్కలు నాటడం, నర్సరీలు ఏర్పాటు చేయడం, స్లమ్ ఏరియాల్లో పర్యటించడంతో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఆస్తి పన్నులు, నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అర్హత కలిగిన మహిళా సంఘాలకు మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మహాసభను విజయవంతం చేయాలి



మహాసభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి లోని ఎస్ఎన్‌డీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న సీపీఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మండల మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమపార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, నాయకులు లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, గోగుల యాదగిరి, బంటు రాజేశ్వరి, షమీం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తైక్వాండో బెల్ట్‌ల ప్రదానం



విద్యార్థులకు బెల్ట్‌లను అందజేస్తున్న కోచ్ రమేష్

మిర్యాలగూడ :తైక్వాండో పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు శనివారం దామరచర్ల మండల కేంద్రంలో వివిధ రకాల బెల్ట్‌లను ప్రదానం చేశారు. దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో రమేష్ తైక్వాండో అండ్ ఫిట్నెస్ ట్రెనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న 32మంది విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, బ్లూ బెల్ట్‌లను కోచ్ రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అనుమతి మేరకు తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి ప్రవీణ్‌కుమార్ అనుమతితో బెల్ట్‌లను ప్రదానం చేసినట్లు కోచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మహమూద్ యూనస్, కమల్, అంబటి ప్రణీత్, పవన్‌కల్యాణ్, మణికుమార్‌లతోపాటు ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ లీమా మేరీ తదితరులు ఉన్నారు.

## అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

దేవరకొండ: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వమే ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన సీపీఐ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పేర్లు ఉన్నప్పటికీ సొంత స్థలం లేకపోవడంతో అనర్హులుగా మారుతున్న నిరుపేదలకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. దేవరకొండ పట్టణంలోని పలు కాలనీల్లో యూజీడీ పనుల వల్ల అంతర్గత సీసీ రోడ్లు దెబ్బతిని ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం ముందుండి పోరాడుతోందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వలమల్ల ఆంజనేయులు, దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, పల్లా సులోచన, జూలూరి వెంకట్రాములు, అనిత, నగేష్, జ్యోతిబసు తదితరులున్నారు.

## సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు



తిమ్మాపురంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీరమ్య

హాలియా : సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ పాలిటెక్నిక్ కంపాసాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీరమ్య, స్వాతి అన్నారు. శనివారం అనుముల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. సస్యరక్షణలో రసాయన, పురుగుల మందులను అవసరం మేరకే వాలన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. విత్తనాలు, పురుగు మందుల రశీదులు పంట పూర్తియ్యేలా భద్రం చేయాలని సూచించారు. రైతులకు సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులను వివరించారు. సేంద్రియ వ్యవసాయం, సాగునీటి ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మహిపాల్‌రెడ్డి, టీచింగ్ అసోసియేట్ లిఖిత, వ్యవసాయ విస్తరణ అధికారి కల్యాణ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సారథి సీపీఐ



మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

కొండమల్లేపల్లి : సీపీఐ ప్రజా పోరాటాల సారథి అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి సోమ్లా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ ఏర్పడిన వంద సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమానికి ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈనెల 29న చెన్నంనేనిపల్లిలో నిర్వహించే కొండమల్లేపల్లి మండల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వరరెడ్డి, కల్లు చరణ్‌రెడ్డి, మల్లయ్యచారి, పరోశ్నయక్, వెంకటయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లపై అవగాహన



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీ కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ అధికారులకు చేయూత పెన్షన్లపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెన్షన్ పొందుతూ మరణించిన వారి వివరాలు, వేలి ముద్రలు వేయలేనటువంటి వారి వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో నర్సరీల నిర్వహణ, తడి, పొడి చెత్తను వేరే చేసే విధానం, వర్మి కంపోస్టు తయారీ విధానం సక్రమంగా లేదని పంచాయతీ కార్యదర్శులను దృష్టిలో ఉంచుకొని మాట్లాడారు. అవగాహన కార్యక్రమంలో డీపీఓ వెంకటయ్య, టీడీపీఎం మోహన్‌రెడ్డి, ఎంపీడీఓలు బాలరాజురెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

మాడుగులపల్లి : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పీఏగా పని చేస్తున్న పోరెడ్డి వెంకట్‌రెడ్డి మాతృమూర్తి రంగమ్మ ఇటీవల మాడుగులపల్లి మండలం పోరెడ్డిగూడెంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర భారీ నీటిపాదులశాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ, నకిరేకల్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి వేముల వీరేశంలు శనివారం రాత్రి రంగమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు సైదిరెడ్డి, అర్జున్‌రెడ్డి, తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ : ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: పేద విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శనివారం దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయులకు మిర్యాలగూడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సబ్జెక్టుల్లో రాణించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేలా తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం రిసోర్స్‌పర్సన్స్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ లావూరి బాలు, రిసోర్స్ పర్సన్స్ మక్బూల్‌అలీ, గులాం అహ్మద్, అంబటి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, సాగరయ్య, తులసీరామ్, రఘు పాల్గొన్నారు.

**ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ తరగతులు**

నిడమనూరు : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధనకు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. నిడమనూరు ఆదర్శ పాఠశాలలో జరిగిని శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ లావూరి వెంకన్న మాట్లాడుతూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని మెరుగైన విద్యా బోధనతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. మాస్టర్ ట్రెయినర్లు, ప్రతి సబ్జెక్టుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు సులభతరమైన విద్యాబోధనపై మెళకువలను డిజిటల్ బోర్డులపై వివరించారు. ఈ ఏడాది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు, నోటు పుస్తకాలు అందజేయనున్నట్లు బడిబాటలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలో కల్పించే వసతులు, ఉచిత యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉదయం రాగి జావ పంపిణీ వివరించాలన్నారు. శిక్షన తరగతుల్లో మాస్టర్ ట్రెయినర్స్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో డీఆర్పీ సదుర్శన్, ఎమ్మార్పీలు జీ సైదులు, ఉపాధ్యాయులు పాంపాటి శ్రీనివాస్ 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శిక్షణ అంశాలను తరగతి గదిలో అమలు చేయాలి**

గుర్రంపోడు : ఉపాధ్యాయులు శిక్షణలో చేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభతరమైన బోధనను అందించాలని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. శనివారం ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడారు. ఆధునిక బోధనా పద్దతులు అమలు చేయడానికి వృత్యంతర శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా, ఆసక్తిగా ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు ఉపాధ్యాయులుతమకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. శిక్షణా రిసోర్స్ పర్సన్‌లను, ఉత్సాహంగా పాల్గొన్న వారిని మండల విద్యాధికారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్‌లు కోదాటి మధుసూదన్, మాలతి, రిజ్వాన్, తిరుమల్‌రావు, డేవిడ్ రామ్, యాదగిరి, విద్యాసాగర్ రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

పెద్దవూర : ఉపాధ్యాయులు ఐదు రోజుల వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో అమలు పరచాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా వచ్చే నెల ఆరో తేదీ నుంచి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేసి వారిలో నైపుణ్యాలను వెలికితీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శేషు, జిల్లా రీసోర్స్ పర్సన్ ఇరుమాది పాపిరెడ్డి, ఎమ్మార్పీలు మేదరి దేవేందర్, దుర్గాప్రసాద్, జుహేదాబేగం, నరేందర్, నర్సింహా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నైపుణ్యాలను మెరుగుపర్చేందుకే శిక్షణ తరగతులు**

హాలియా : నైపుణ్యాలను మెరుగుర్చుకునేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో దోహదం చేస్తాయని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. అనుముల మండలంలోని ప్రాథమిక పాఠశాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఐదు రోజులుగా నిర్వహించిన వృత్యంతర శిక్షణ శనివారం నాటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాత్మిక గురువు సత్యనారాయణ రాజు. రిటైర్డ్ టీచర్స్ పెన్షనర్స్ మండల అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య, రిసోర్స్ పర్సన్‌లు మద్దెల ప్రసాద్, మంచికంటి మధు, కట్ట మధు, వీరాసింగ్, సైదిరెడ్డి, హరివర్ధన్, సంధ్య, బాను ఉన్నారు.



గుర్రంపోడు : మాట్లాడుతున్న ఎంఈఓ యాదగిరి



హాలియా : మాట్లాడుతున్న ఎంఈఓ గుండా కృష్ణమూర్తి



పెద్దవూరలో మాట్లాడుతున్న ఎంఈఓ తరి రాములు

### ఏరియా ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్లు అభినందనీయం

మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో తుంటి మార్పిడి ఆపరేషన్లు, మోకాలు చిప్పల మార్పిడి వంటి అరుదైన ఆపరేషన్లు చేయడం అభినందనీయమని బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళియాదవ్ అన్నారు. శనివారం ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు మరింతగా కృషి చేయాలని కోరుతూ శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏరియా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### జూదరులపై కేసు నమోదు

మిర్యాలగూడ టౌన్: పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించి 11మందిపై కేసు నమోదు చేశారు. వివరాలు.. మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామ శివారులో మూసీ పరీవాహక ప్రాంతంలో శుక్రవారం రాత్రి కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేయగా జూదరులు తప్పించుకున్నారు. రూ.11,500 స్వాధీనం చేసుకుని, 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపారు.

### అడవిదేవులపల్లిలో బలి కార్యక్రమం

అడవిదేవులపల్లి : మహిషాసురమర్థిని అమ్మవారి జాతరలో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రాంమోహన్ శర్మ వేదమంత్రాల అమ్మవార్ల బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### బొడ్రాయికి పూజలు



పూజల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి వార్షికోత్సవం నిర్వహించారు. గణపతి పూజ, నవగ్రహ పూజ, హోమం, కుంకుమార్చన, నాభిశిలకు పంచామృతాభిషేకం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, మాజీ జెడ్పీటీసీ పస్నూరి సరస్వతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి దంపతులు, లింగారెడ్డి దంపతులు యుగేందర్‌రెడ్డి, బూడిద వెంకటేష్‌యాదవ్, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ,మల్లేష్‌యాదవ్, ఆలయ పూజారులు గణపతిశర్మ, సదాశివశర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హాలియా : స్థానిక నాగార్జున ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం పట్టణంలోని న్యూకిడ్స్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు లింగారెడ్డి, కోటిరెడ్డి, పాపిరెడ్డి, సురేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ ఖరీం, సునీత, పుణ్యవతి, రంజాన్ అలీ, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, సుమన్, నారాయణ రావు, బాలయ్య, వంశీ, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, అనిల్, విజయలక్ష్మి, స్వాతి, ఉషా, అమర్‌నాథ్, కృష్ణ, రాధిక, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.